కేటీఆర్‌ను కలిసిన కార్పొరేటర్లు

కేటీఆర్‌ను కలిసిన కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్,దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్/ఉప్పల్, జూలై 16: బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు కార్పొరేటర్‌తో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, శ్యామ్ పాల్గొన్నారు.

సర్కారు భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్‌కలెక్టరేట్, జూలై 16: ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని అడిషనల్ కలెక్టరేట్ విజయేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం జేసీ చాంబర్‌లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో సర్వే ల్యాండ్ కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములను పర్యవేక్షించే బాధ్యత శాఖ అధికారులపై ఉందన్నారు. ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. సెంటు భూమిని కూడా అన్యాక్రాంతం కాకుండా చూడాలని సర్వేలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, సర్వేయర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

శామీర్‌పేట, జూలై 16 : గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సైదులు సూచించారు. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి, గ్రామ పంచాయతీ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రత్యేక అధికారులు పాలనలో అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు, దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టుట, హరితహారం, మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మమతభాయి, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంఈవో వసంతకుమారి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం..

శివాజీనగర్‌లో అధికారులతో కలిసి పర్యటించి సమస్యను పరిశీలిస్తున్న కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

జవహర్‌నగర్,జూలై 16:కాలనీని ముంచెతున్న మురుగు నీరు అంటూ ఈ నెల 14న 'నమస్తే తెలంగాణ 'పత్రికలో కథనం ప్రచురించాం. కథనానికి స్పందించన కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి మంగళవారం శివాజీనగర్‌లో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైనేజీ పనులను త్వరలోనే ప్రారంభించి సమస్యను శాశ్వతంగా పరిష్కరం అయ్యేలా కృషి చేస్తానానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శివాజీనగర్‌కాలనీవాసులు కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్ప, ఇంజనీరింగ్ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

బాధితురాలికి కార్పొరేటర్ చేయూత

బాధిత మహిళలకు తోపుడు బండిని అందజేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ దంపతులు

ఉప్పల్, జూలై 16: బాధిత మహిళకు నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అండగా నిలిచారు. నాచారంలో సోమవారం వర్షానికి గోడకూలి తోపుడు బండి ధ్వంసమైన సంఘటనలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ తక్షణమే స్పందించి, సంఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈమేరకు బాధిత మహిళలకు నూతన తోపుడు బండిని మంగళవారం కార్పొరేటర్ అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులకు బాధిత మహిళ కృతజ్ఞతలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, భూపాల్‌రెడ్డి, రామకృష్ణ, గద్ద యుగేందర్, రాంచందర్, కుమార్, రాజేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఉప్పల్, జూలై 16: నాచారం డివిజన్‌లోని కార్తికేయనగర్‌లో సీసీ రోడ్డు పనులను మంగళవారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదనీటితో ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో నేతలు సాయిజెన్ శేఖర్, భూపాల్‌రెడ్డి, మహేష్, దానం కుమార్, రాజేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్‌శాంతిసాయిజెన్ శేఖర్

గోధుమకుంటలో జోరుగా అక్రమ నిర్మాణాలు

గోధుమకుంటలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు

కీసర, జూలై 16: గోధుమకుంటలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.గోధుమకుంటలోని రాయల్ ఓక్ కాలనీలో రెసిడెన్సీ ఏరియాల్లో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా భారీ అక్రమ షెడ్లు నిర్మాణాలు కొనసాగుతున్నాయి. దీనికి పంచాయతీ అధికారుల సహకారం ఉన్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని కోరుతున్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సు సౌకర్యం

చర్లపల్లి, జూలై 16: కుషాయిగూడ డిపో పరిధిలోని ఈసీఐఎల్ బస్ టెర్మినల్ నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సు సౌకర్యాలను కల్పిస్తున్నామని డిపో మేనేజర్ చంద్రకాంత్ పేర్కొన్నారు. డిపో ఆవరణలో ఆయన మాట్లాడుతూ కుషాయిగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు కోసం ఈనెల 19న సాయంత్రం అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీస్‌ను ఏర్పాటు చేశామని, తిరిగి 21న అరుణాచలం నుంచి బయలుదేరి 22న హైదరాబాద్‌కు చేరుకుంటుందని, ఆలయ దర్శనం, భోజన వసతి ఖర్చులు ప్రయాణికులదేనని, టికెట్ బుకింగ్ కోసం ఆన్‌లైన్‌లో www.tgsrtconline.im లో, ఈసీఐఎల్ బస్ టెర్మినల్‌లో బుక్ చేసుకొవాలని ఆయన సూచించారు.

అంగన్‌వాడీల్లో..సృజనాత్మక విద్యనందిస్తాం

అంగన్‌వాడీ పాఠశాలో చేరాలంటూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తున్న సూపర్ వైజర్ ధనలక్ష్మి, విద్యార్థులు

పాతరామంతాపూర్‌లో అమ్మమాట అంగన్‌వాడీ బాట ర్యాలీ నిర్వహిస్తున్న టీచర్లు

జవహర్‌నగర్, జులై 16: అంగన్‌వాడీల్లో సృజనాత్మకతతో కూడిన విద్యనందిస్తున్నామని, చిన్నారుల భవిష్యత్తుకు అంగన్‌వాడీ పాఠశాలలే పునాది వేస్తున్నాయని సూపర్ వైజర్ ధనలక్ష్మి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ రాజీవ్‌గాంధీనగర్‌లో శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ మూడేండ్ల నుంచి ఆరేళ్ళలోపు చిన్నారులు అంగన్‌వాడీ పాఠశాలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తు అంగన్‌వాడీ పాఠశాలల ప్రముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మునిష, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మేడ్చల్ రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరు అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ వార్డు కౌన్సిలర్ హంస కృష్ణగౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కండ్లకోయ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అమ్మ మాట అంగన్‌వాడీ కార్యక్రమం

ఈ కార్యక్రమంలో టీచర్లు లత, సుధారాణి, తల్లులు పాల్గొన్నారు.

రామంతాపూర్: రామంతాపూర్‌లోని పాతరామంతాపూర్ పలు కాలనీల్లో మంగళవారం అమ్మబాట అంగన్‌వాడీబాట నిర్వహించారు. వీధి,వీధి తిరుగుతూ రెండున్నర సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు ,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మద్యం విక్రేతలపై కేసు

శామీర్‌పేట, జూలై 16 : మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై శామీర్‌పేట పోలీసులు కొరడా ఝులిపించారు. శామీర్‌పేట మండలం పొన్నాల్ గ్రామంలో బెల్ట్ షాపుల విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అక్రమ మద్యం విక్రయించడంతో గ్రామాల్లో పారిశుధ్యం, ప్రజరోగ్యం పాడైపోతున్నాయని మహిళలు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సీఐ శ్రీనాథ్ నేతృత్వంలో శామీర్‌పేట మండలం పొన్నాల్, ఉప్పర్‌పల్లి గ్రామాల్లో మద్యం విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులో ఎల్.రాము, జి.మల్లేశ్, పి.మోహన్‌లను అదుపులోకి తీసుకోగా వారి నుంచి 35 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఉప్పల్ ప్రధాన రహదారిలో కుంగిన రోడ్డు

ఉప్పల్, జూలై 16 : ఉప్పల్‌లోని వరంగల్ జాతీయ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో రోడ్డు కుంగిపొయింది. దీనితో ప్రధాన రహదారిలో పెద్ద గొయ్యి ఏర్పడింది. విషయం తెలియని వాహనదారులు ప్రమాదాలకు గురైనారు. ఈ రహదారిలో వెళ్తున్న కారు గోతిలో ఇరుక్కుపోయింది. స్పందించిన అధికారులు సమస్యను పరిష్కరించారు. మున్సిపల్ ప్రాజెక్టు విభాగం, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ అధికారులు పర్యటించి సమస్యను పరిశీలించారు. తక్షణ మరమ్మతు చర్యలు చేపట్టారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చర్లపల్లి, జూలై 16 : చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ ఆక్స్‌ఫర్డ్ స్కూల్ వద్ద ఈనెల14న మద్యం మత్తులో ఓ వ్యక్తి కిందపడిగాయాలకు కవాదంతో చికిత్స నిమిత్తం పోలీసులు గాంధీ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవాం మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. వ్యక్తి వివరాలు తెలిస్తే చర్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి.

ఉప్పల్, జూలై 16: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు అన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై మంగళవారం పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఈ చందన, డీపీఓ రమాదేవి, ఎంటమాలజీ ఏఈ నరేష్‌రెడ్డి, సూపర్‌వైజర్ రాజేశ్వర్‌రెడ్డి, సుదర్శన్, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో..

రామంతాపూర్: సీజనల్ వ్యాధుల నివారణపై మంగళవారం అధికారులు రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీవాణి ,డి ప్యూటీ కమిషనర్ ఆంజనేయులు,డీఈ చందన, డీపీ ఓ ఉమాదేవి, నరేశ్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, సుదర్శన్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడి కేసులో ఇద్దరి అరెస్టు

అల్వాల్ పీఎస్‌లో వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ కోటిరెడ్డి

మల్కాజిగిరి, జూలై 16: మహిళపై లైంగిక దాడి కేసులో ఇద్దరి అరెస్టు చేసిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. అల్వాల్‌కు చెందిన రంగపాక సాయికుమార్, మచ్చ బొల్లారంకు చెందిన మహ్మద్ సలీ మ్ ఆటో డ్రైవర్లుగా పనిచేస్తుంటాడు. ఇద్దరు స్నేహితులు కాగా తరచూ గోల్కొండలోని ఓరెస్టెరెంట్‌కు వచ్చి కలిసి మద్య తాగుతుంటా రు. శుక్రవారం ఓ మహిళ వారి ఆటో ఎక్కింది. ఆటోలో వివిధ ప్రాంతాల్లో తిప్పి అటునుంచి బోలేరో వాహనంలోకి ఆమెను బలవంతంగా ఎక్కించి మద్యం తాగించి లైంగిక దాడి చేశారు. సదరు మహిళ బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో జీరో ఎఫ్ఆర్ చేసి అల్వాల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు. పోలీసులు సాయికుమార్, సలీమ్‌లను అరెస్టుచేసి రిమాండుకు తరలించారు. నిందితులను త్వరగా పట్టుకున్న పోలీసులను డీసీపీ అభినందించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొకుంట్ల చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 16 : ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగాలని నాగారం చైర్మన్ చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం ఆర్‌పీలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఐదేళ్లలో ఏడాదికి రూ.1000 కోట్ల చొప్పున మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుందన్నారు. మహిళలు గ్రూప్‌లుగా ఏర్పడి, క్యాంటిన్లు, కుట్లు, పిండి వంటల తయారీ యూనిట్‌ల ఏర్పాటు చేసుకొని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ సమావేశంలో కమిషనర్ రాజేందర్ కుమార్, మేనేజర్ చంద్ర శేఖర్, మెప్మా ఏపీఎం నర్సింహ, ఆర్‌పీలు పాల్గొన్నారు.

ఆట వస్తువులు పారంభం

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని బౌద్ధనగర్‌లో రూ.5లక్షలతో నిర్మించిన పార్కు ప్రహరీ, చిన్నారుల ఆట వస్తువులను చైర్ పర్సన్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్ కుమార్, కౌన్సిలరు లావణ్యశ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి

మేడ్చల్, జూలై 16 : వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ మున్సిపాలిటీ చైర్మన్ మర్రి దీపికానర్సింహ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో మంగళవారం కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్ ఎండ్ల శ్రీనివాస్ రెడ్డితో కలిసి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఈ జ్ఞానేశ్వర్ రెడ్డి, మెప్మా సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలి

శామీర్‌పేట: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి బాధ్యతగా రక్షించాలని తూంకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, కమిషనర్ వెంకటగోపాల్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మంగళవారం తూంకుంట మున్సిపాలిటీలోని 15వ వార్డు పోతాయిపల్లిలోని ప్రభుత్వ ప్రస్థలంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు హరిబాబు, నర్సింగ్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు మిర్జా షఫీ ఉల్లాబేగ్, మేనేజర్ శ్రావణ్‌కుమార్, ఆర్ఐ భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలను పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి



అల్వాల్ డివిజన్ రాంనగర్ ఫెస్-2 కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మౌలిక వసతులు కల్పిస్తాం

మల్కాజిగిరి, జూలై 16: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రాంనగర్ ఫేజ్-2 కాలనీలో కార్పొరేటర్ పాదయాత్రచేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ లక్ష్మి ఎంటమాలజీ ఏఈ అనిల్, సాయి, రాజు, రామరావు, భాస్కర్, వెంకటేష్, మల్లేష్ గౌడ్, కన్నగౌడ్, యాదగిరి, సాజిద్, అంజయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

రానున్న రోజులు బీఆర్ఎస్‌వే..

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు శంబీపూర్ రాజును కలిసిన నాయకులు

మేడ్చల్, జూలై 16: రానున్న రోజులు బీఆర్ఎస్‌వేనని, ఎవరూ అధైర్యపడొద్దని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు శంబీపూర్ రాజు అన్నారు. మంగళవారం మండల బీఆర్ఎస్ నాయకులు మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ శంబీపూర్‌ను తన క్యాంపు కార్యాలయంలో కలిశారు.

డ్రైనేజీ సమస్యపై దృష్టిసారించండి

కాప్రా, జులై 16: కాప్రాడివిజన్ సాకేత్ మిథిలా కాలనీ వాసులు ఇతర కాలనీల నుంచి వచ్చే డ్రైనేజీ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ డ్రైనేజీ వల్ల కాలనీలో తలెత్తే సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు జీహెచ్ఎంసీ పక్షాన అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆ కాలనీ ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాశ రావు కాప్రాసర్కిల్ డిప్యూటీకమిషనర్ పి.ముకుందరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు డీసీకి ఆయన మంగళవారం వినతిపత్రం సమర్పించారు.

డీసీకి వినతిపత్రం ఇస్తున్న ఆ కాలనీ ప్రతినిధి

అ'పూర్వ' సమ్మేళనం

శామీర్‌పేట:మండల పరిధి పొన్నాల్ గ్రామంలోని ఉన్నత పాఠశాల 2006-07లో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మంగళవారం మూడుచింతలపల్లి మండలం కేశ్వాపూర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి చిన్న నాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 16: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) ఏడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 23 నుంచి, బీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 13 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

రీవాల్యూయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ, బీపీఈడీ, డీపీఈడీ మొదటి, మూడో సెమిస్టర్ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం

శామీర్‌పేట, జూలై 16: శామీర్‌పేటలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాల జగద్గిరిగుట్ట క్యాంపస్‌లో ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవాన్ని మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రాత్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ విద్యార్థులు క్రాఫ్ట్, ట్రేడ్ బ్యాగ్స్, నెక్లెస్స్, పేయింటింగ్, మెహింది, హేయిర్ స్టైల్, డెజర్ట్, టెక్నికల్ స్కిల్స్ మొదలగు ప్రదర్శనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

ఉప్పల్, జూలై 16: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని డీఎస్‌జీ పాఠశాల ఎండీ కె.నవీన్‌కుమార్ అన్నారు. నాచారంలోని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ బూట్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈమేరకు 5 నుంచి 12 వ తరగతి విద్యార్థులు హాజరైనారు. కార్యక్రమాన్ని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కె.నవీన్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోర్ హెడ్ ఆపరేషన్స్ కిశోర్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ సుమమీనన్ పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ

పీర్జాదిగూడ, జూలై 16: దైవదర్శనాలకు వెళ్లి వచ్చే సరికి ఇంటి తాళాలు పగలగొట్టి 2తులాల బంగారు ఆభరణాలు, సుమారు రూ.50వేలు నగదు దొంగిలించిన సంఘటన మేడిపల్లి పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.... పీర్జాదిగూడ సాయిఐశ్వర్య కాలనీ రోడ్డు నెంబర్ 13లో నివాసం ఎం.రామ్ ప్రసాద్ శర్మ, పురోహితుడిగా పనిచేస్తున్నాడు. ఈనెల 5న కుటుంబసభ్యులతో కలిసి పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్ళాడు. తిరిగి మంగళవారం వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది.లోపల వెళ్లి చూడగా బీరువాలోని రూ. లక్షా 50వేల విలువైన 2 తులాల బంగారు గొలుసుతో పాటు రూ.50వేల నగదు కనిపించిలేదు. బాధితుడు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నూతన నియామకం

రామంతాపూర్, జూలై 16 : రామంతాపూర్ బోనాల ఉత్సవ కమిటీని మంగళవారం గ్రామ ప్రముఖుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బుర్ర రాజేశ్వర్,ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రాజేశ్,ఉపాధ్యక్షులు వల్ల సత్యనారాయణ,కోశాధికారి ముత్యాల జంగయ్య ,గౌరవసలహాదారు సుర్విబీష్మగౌడ్, ముత్యా నర్సింహ,బొడ్డుపల్లి శ్రీనివాస్,నామ్ బుచ్చిరెడ్డి,బొడ్డు బాలయ్యయాదవ్, సర్వ సత్తయ్యయాదవ్,సుర్వి మురళీగౌడ్,తదితరులు ఎంపికైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను ప్రశాంతంగా, వైభవంగా నిర్వహిస్తామన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client Sri Macha Raju, S/o. Macha Rajanarsu, R/o. Shantinagar, Secunderabad, has entered into an Agreement of Sale in respect of the property residential Flat No. F-2 in First floor of VIGNESH RESIDENCY bearing Municipal No. 10-475/6, on Plot No. 5, in Survey No. 719/1, Flat admeasuring 830 Sq.fts., plinth area (including common area) along with proportionate undivided share of land adm 29.00 Sq.yds. or 24.24 Sq.mts. (out of 232 Sq.yds.), situated at Prem Vijay Nagar Colony within the Limits of GHMC, bounded on North: Open to Sky, South: Open to Sky, East: Open to Sky, West: Stair case & Flat No. F-1 with Smt. Thogari Niveditha @ Gadadasu Niveditha, W/o. Gadadasu Venkatesh-warlu, R/o. Hyderabad.

If any person(s) have any right, title, interest or objections in respect of the above property, they may contact the undersigned with relevant documents and objections in writing within a period of 7 days from the date of this publication and claim if any made thereafter shall not be entertained and my client shall proceed with the Registration of Sale Deed.

D.SHIV KUMAR, Advocate
H.No. 12-1-735/1, Shantinagar,
North Lallaguda, Sec-Bad-17,
**Cell: 9